# విద్యార్థుల జీవితాలతో చలగాటం



• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటి? అని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని విమర్శించారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి, ఇప్పటికైనా కండ్లు తెరువు, నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అని అన్నారు.

# బిషప్ డ్యానల్ రాజ్ దంపతులకు సన్మానం




**సదాశివపేట. సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** గత ఎనిమిది సంవత్సరాలుగా న్యూ మెథడిస్ట్ చర్చిలో సేవలు అందిస్తున్న సందర్భంగా ఆ చర్చి సంఘస్తులు బిషప్ డ్యానల్ రాజ్ దంపతులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డ్యానల్ రాజ్ సంఘస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు యొక్క ప్రేమను ఆయన ఎంతో పవిత్రమైన మనసుతో ఉన్నాడో, ఆయన బిడ్డలాం అయినా మనం కూడా అంతే పవిత్రమైన మనసుతో కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ముఖ్య పెద్దలు సంజీవరావు, శాంత కుమార్, కృష్ణయ్య, రత్నాకర్, ఏసేపు, సంఘస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## హాస్టల్ గోడ కూలి గాయపడిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాలలో ప్రమాదవశాత్తు హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. జరిగిన ఘటన పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్టల్ లోని మిగిలిన భవనాల స్టాండర్డ్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గోడ కూలి స్వల్పంగా గాయపడిన ముగ్గురు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల విద్యార్థుల క్లాస్ లు యధావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశించారు.

# ఖేడ్ కు తాగునీటి కష్టాలు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీలో దాదాపు 40 వేల జనాభా కు త్రాగునీరు మూడు రోజులకు ఒకసారి తాగు రావడంతో నారాయణఖేడ్ పట్టణ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు ఓ ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖేడ్ మున్సిపాలిటీలో దాదాపు 40 వేల జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను నాన్న ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి , ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ, పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేయించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు. వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్థత ప్రభుత్వం హనీ మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి , నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి

# ఆలయం హుండీ లెక్కింపు



**గుమ్మడిదల, సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** గుమ్మడిదల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కించినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి తెలిపారు. గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడిదల లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 271780 రూపాయలు రాగా, దుర్గ భవాని ఆలయంలోని హుండీ 30600, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ఉండి 15273 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, బతుకమ్మ దసరా ఉత్సవాల సందర్భంగా శరన్నవరాత్రి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు.

# నేడు రక్తదాన శిబిరం

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 9 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలో ఉత్తమ రక్తదాత ఓం ప్రకాష్ , జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయగలరని రక్తదాతలకు తెలియజేశారు. ఈ రక్త దాన శిబిరం నారాయణఖేడ్ పట్టణం లోని కరస్వతి రోడ్ "నోవా హాస్పి టల్"లో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కావున ఖేడ్ యువత రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.